Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శుక్రవారం 21/08/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడకూడదు

**⏭|త్రిభాషా విధానంపై సుప్రీంకోర్టు**

**టి మీడియా, ఆగస్టు 20, ఢిల్లీ బ్యూరో :**

సీబీఎస్ఈ త్రిభాషా విధానంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విధానం వల్ల పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడకూడదని పేర్కొంది. 9వ తరగతి విద్యార్థులు మూడు భాషలను అభ్యసించడాన్ని తప్పనిసరి చేస్తూ సీబీఎస్ఈ తీసుకొచ్చిన విధానం వల్ల తలెత్తే సమస్యలకు పరిష్కారం కనుగొనాల్సిన అవసరాన్ని ప్రస్తావించింది. త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టడంలో తప్పు లేదని, అయితే దానిని అమలు చేస్తున్న తీరుపైనే పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారని తెలిపింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సూర్య కాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి. మోహనాలతో కూడిన సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది.




### బీఆర్ఎస్ కాలంలో

# భారీగా భూ రికార్డుల ట్యాంపరింగ్?





జీఓ నెంబర్ 58,59 కింద రెగ్యులర్ అయిన భూముల జాబితా



GOVERNMENT OF ANDHRA PRADESH
REVENUE DEPARTMENT

From
Sri B. Ashok Chakravarthy, M.P.Sc.,
Tahsildar, Khammam (U)

To
The District Registrar,
Khammam.

Sub: Government Lands – Khammam District – Khammam (U) Mandal – registrations were took place for the Government Lands situated in Khammam (U) Mandal – Request to stop the registrations of Gov Lands – Reg.
Ref: 1. Instructions of the District Collector, Khammam.

****

I invite kind attention to the ref. cited and submit that the District Khammam has received so many complaints regarding the registration of G Lands situated in the limits of Khammam Town and as well as in Khammam (U And also issued serious instructions to stop such registrations.

In this regard, I herewith submit the details of Government Lands in (U) Mandal for your convenience. And request to instruct the Joint-Registrar to verify the list before registrations.

Thanking you Sir.

Encl: Govt. Lands List.

Yours faithf

Tahsildar, Kham

Copy submitted to the District Collector, Khammam for favour of information.
Copy submitted to the Revenue Divisional Officer, Khammam for favour of inf

2012 లో నాటి ఖమ్మం అర్బన్ తహసీల్దార్ ఇచ్చిన నిషేధిత భూముల లెటర్



2018 నాటి నిషేధిత భూముల జాబితా

**⏭|ఖమ్మం, పాలేరు ల్లో విలువైన భూములపై వివాదాలు**

**⏭| ప్రైవేట్ భూములు నిషేధిత జాబితాలోకి**

**టీ మీడియా, ఆగస్టు 20, ఖమ్మం బ్యూరో:**

తెలంగాణలో భూ రికార్డుల మార్పులు, భూముల వర్గీకరణపై గతంలో అనేక ఆరోపణలు వెల్లువెత్తగా.. ఖమ్మం జిల్లాలోనూ ధరణి వ్యవస్థను అడ్డం పెట్టుకుని భారీ స్థాయిలో భూ రికార్డులు తారుమారు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల పరిధిలో ప్రభుత్వ భూములు రికార్డుల్లో కనిపించకుండా పోయాయని, మరోవైపు ప్రైవేట్ భూములను నిషేధిత భూముల జాబితాలో చేర్చారనే ఫిర్యాదులు ఉన్నాయి.2018 తర్వాత భూ రికార్డుల మార్పులు వేగం పుంజుకున్నాయని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. విలువైన భూముల రికార్డుల్లో మార్పులు జరగడంతో రైతులు, భూ యజమానులు ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. ఈ వ్యవహారంలో అప్పటి రెవెన్యూ అధికారుల పాత్రపై కూడా ఆరోపణలు ఉన్నాయి. కొందరు రాజకీయ నాయకుల అండదండలతోనే భూ వ్యవహారాలు సాగాయనే విమర్శలు అప్పట్లో వినిపించాయి.

మామిళ్లగూడెంలో సెటిల్‌మెంట్ కేంద్రం

ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెంలో ఓ సాధారణ ఆటో డ్రైవర్ నిర్వహించినట్లు చెబుతున్న భూ సెటిల్‌మెంట్ కేంద్రం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నెలకు సుమారు రూ.50 వేల అద్దె చెల్లిస్తూ ఐదేళ్ల పాటు కార్యాలయం నిర్వహించినట్లు స్థానికంగా ప్రచారం జరిగింది. ప్రభుత్వ భూములను ప్రైవేట్ భూములుగా చూపిస్తూ విక్రయాలకు సంబంధించి పలు అగ్రిమెంట్ పత్రాలు తమ వద్ద ఉన్నాయని టీ మీడియా వర్గాలు తెలిపాయి. గట్టయ్య సెంటర్, ఖమ్మం--సూర్యాపేట హైవే సమీపంలోని జీళ్లచెరువు ప్రాంతాల్లోనూ అప్పట్లో భూ సెటిల్‌మెంట్ కేంద్రాలు నడిచినట్లు సమాచారం. ప్రభుత్వం మారిన తర్వాత ఈ కేంద్రాలు కనిపించకుండా పోయాయని స్థానికులు చెబుతున్నారు. పాలేరు నియోజకవర్గానికి చెందిన ఓ మండల రెవెన్యూ అధికారిపై, ఖమ్మంకు చెందిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులపై నమోదైన ఫిర్యాదులు అప్పటి భూ వ్యవహారాలపై (మిగతా 2లో)

## భూ భారతి'యే మా ప్రభుత్వానికి రెఫరెండమ్

**⏭| రాబోయే ఎన్నికల్లో మా పనితీరుకు ఇదే ప్రామాణికం**

**⏭| బేతుపల్లి సభలో మంత్రి పొంగులేటి ప్రకటన**

**టీ మీడియా, ఆగస్టు 21, సత్తుపల్లి :**

"ఈ ప్రజా ప్రభుత్వంలో మేము ప్రవేశపెట్టిన 'భూ భారతి' చట్టం అమలే రాబోయే ఎన్నికల్లో మా ప్రభుత్వ పనితీరుకు రెఫరెండమ్. చట్టం తెచ్చేనాడే ఈ మాట చెప్పాం.. ఈ రోజుకీ అదే మాట మీద నిలబడుతున్నాం. ప్రజల తీర్పు దగ్గరకు పోయినప్పుడు మీకు ఫలితాలు ఏంటో గతంలో చూపించాం.. భవిష్యత్తులోనూ అవే ఫలితాలు పునరావృతం అవుతాయి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ (మిగతా 2లో)

## కాంగ్రెస్ నేత సజ్జన్ కుమార్ కన్నుమూత



**టీ మీడియా, ఆగస్టు 21, ఢిల్లీ బ్యూరో :**

కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్ కన్నుమూశారు. 1984 నాటి సిక్కు అల్లర్ల కేసులో ఆయన జీవితకాల శిక్షను అనుభవిస్తున్నారు. ఢిల్లీలోని సఫ్దార్‌జంగ్ ఆస్పత్రిలో ఆయన ప్రాణం విడిచారు. తీహార్ జైలు నుంచి ఆయన్ను చివరి క్షణాల్లో ఆస్పత్రికి (మిగతా 2లో)



# బీఆర్ఎస్ కాలంలో భారీగా భూ రికార్డుల ట్యాంపరింగ్?

(మొదటి పేజీ తరువాయి)
అనుమానాలకు తావిస్తున్నాయి.

పాలేరులో రైతుల భూములపై వివాదాలు

కూసుమంచి మండలానికి చెందిన ఓ రైతుకు ఒకే సర్వే నంబర్‌లో రెండు ఎకరాల భూమి ఉన్నట్లు సమాచారం. హైవేకు సమీపంలో ఉన్న ఈ భూమిని ఆయన ఇద్దరు కుమారులకు చెరో ఎకరం చొప్పున ఇచ్చారు. అయితే ఒక కుమారుడి ఎకరానికి ప్రైవేట్ భూమిగా పాస్‌బుక్ జారీ కాగా, అదే సర్వే నంబర్‌లో ఉన్న మరో ఎకరానికి సంబంధించి రికార్డుల్లో భిన్నమైన వివరాలు నమోదయ్యాయని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది.

ఈ సమస్య పరిష్కారం కోసం ఐదేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని బాధితులు చెబుతున్నారు. ఇలాంటి కేసులు కూసుమంచి మండలంలోనే వంద ఎకరాలకు పైగా ఉన్నాయని వారు పేర్కొంటున్నారు. ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాల్లోనూ ఇలాంటి భూ రికార్డు వివాదాలు ఉన్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయి.

రైతు బంధు నిధులపైనా ఆరోపణలు

రికార్డుల్లో వాస్తవంగా లేని భూములు, సర్వే నంబర్లు ధరణిలో కనిపించేలా చేసి కొందరు రైతు బంధు ప్రయోజనాలు పొందారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. హైవే నిర్మాణం కోసం సేకరించిన భూములను సాగు భూములుగా రికార్డుల్లో కొనసాగించడం ద్వారా ప్రభుత్వ నిధులు దుర్వినియోగమయ్యాయనే ఫిర్యాదులు ఉన్నాయి.అదేవిధంగా ప్రభుత్వ భూములకు బై నంబర్లు సృష్టించి వాటిని ప్రైవేట్ భూములుగా రికార్డుల్లోకి మార్చి రిజిస్ట్రేషన్లు చేసిన ఘటనలపై కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ అంశాలపై పూర్తి స్థాయి విచారణ జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

ఖమ్మం నగరంలోనూ రికార్డుల మార్పులు

ఖమ్మం నగరం అర్బన్ మండలంగా ఉన్న సమయంలో 2012లో అప్పటి తహసీల్దార్ అశోక్ చక్రవర్తి జిల్లా రిజిస్ట్రార్‌కు నిషేధిత భూముల జాబితాను ఆర్‌సీ నంబర్ దీ7301/2012 ద్వారా పంపినట్లు పత్రాలు సూచిస్తున్నాయి.

ఆ జాబితాలో సర్వే నంబర్ 14లో 20 కుంటలు, 24లో 3.20 ఎకరాలు, 84లో 4.27 ఎకరాలు, 217లో 41.07 ఎకరాలు తదితర భూముల వివరాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇవన్నీ విలువైన ప్రభుత్వ భూములుగా అప్పటి రికార్డుల్లో నమోదై ఉన్నట్లు సమాచారం.

అయితే 2018 నాటికి కొన్ని సర్వే నంబర్లలో ఉన్న మొత్తం 28 ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో చేర్చినట్లు రికార్డులు సూచిస్తున్నాయి. మరోవైపు సర్వే నంబర్ 36లో ఎకరం, 37, 39 సర్వే నంబర్లలోని ప్రైవేట్ భూములను ప్రభుత్వ భూములుగా రికార్డుల్లో పేర్కొన్నట్లు బాధితులు చెబుతున్నారు. ఈ వ్యవహారాలపై కొందరు కోర్టులను ఆశ్రయించగా, కొన్ని కేసులు ప్రస్తుతం న్యాయస్థానాల పరిధిలో ఉన్నట్లు సమాచారం.

వెయ్యి కోట్ల విలువైన భూములపై వివాదాలా?

2012లో ప్రభుత్వ భూములుగా ఉన్నట్లు నమోదైన కొన్ని భూములు ఆ తర్వాత బై నంబర్ల ద్వారా ప్రైవేట్ భూములుగా మారి రిజిస్ట్రేషన్లు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2015 తర్వాత భూ రికార్డుల్లో జరిగిన మార్పులపై సమగ్ర విచారణ జరిపితే కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని బాధితులు కోరుతున్నారు.ఖమ్మం నగర పరిధిలోనే సుమారు రూ.వెయ్యి కోట్ల విలువైన భూములు వివాదాస్పదంగా మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించిన కొన్ని కీలక పత్రాలను టీ మీడియా సేకరించింది. గత ప్రభుత్వ కాలంలో 58, 59 జీవోల కింద జరిగిన భూముల రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన పత్రాలను కూడా టీ మీడియా పరిశీలిస్తోంది.

రాజకీయ అండదండలపై ఆరోపణలు

భూ రికార్డుల మార్పులు, భూ వ్యవహారాల్లో పాలేరు నియోజకవర్గానికి చెందిన కొందరు రాజకీయ నాయకులు, వారి అనుచరుల పాత్రపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం నగరంలో నివాసం ఉంటూనే గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ కార్యకలాపాలు నిర్వహించిన కొందరు నాయకుల ఆస్తులు, ఆర్థిక పరిస్థితుల్లో 2016 తర్వాత వచ్చిన మార్పులపై కూడా స్థానికంగా చర్చ జరుగుతోంది.

అయితే ఈ ఆరోపణలకు సంబంధించి పూర్తి ఆధారాలు, అధికారిక విచారణ నివేదికలు వెలువడాల్సి ఉంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల వివరణ కూడా తీసుకోవాల్సి ఉంది.

అమాయకులుగా కొనుగోలుదారులు

ప్రభుత్వ భూములను ప్రైవేట్ భూములుగా చూపించి పేద, మధ్యతరగతి ప్రజలకు ప్లాట్లుగా విక్రయించారనే ఆరోపణలు ఉన్నాయి. వాటిని కొనుగోలు చేసిన పలువురు ఇప్పుడు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని బాధితులు చెబుతున్నారు.

మామిళ్లగూడెంలో గతంలో భూ సెటిల్‌మెంట్లు నిర్వహించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తి ప్రస్తుతం అందుబాటులో లేదని స్థానికులు చెబుతున్నారు. అతని ద్వారా ప్రభుత్వ భూములను ప్రైవేట్ భూములుగా చూపిస్తూ జరిగినట్లు ఆరోపణలు ఉన్న కొన్ని అడ్వాన్స్ అగ్రిమెంట్ పత్రాలను టీ మీడియా సేకరించింది.భూ రికార్డుల మార్పులు నిజంగా ఎవరి హయాంలో జరిగాయి? ఎవరి ప్రయోజనం కోసం జరిగాయి? ప్రభుత్వ భూములు ఎలా ప్రైవేట్ భూములుగా మారాయి? రైతుల భూములు నిషేధిత జాబితాలోకి ఎలా వెళ్లాయి? ఈ వ్యవహారాల్లో అధికారుల పాత్ర ఎంత? రాజకీయ నాయకుల ప్రమేయం ఉందా?ఈ ప్రశ్నలకు సమాధానాలు సమగ్ర విచారణతోనే తేలాల్సి ఉంది.

(టీ మీడియా సేకరించిన మరిన్ని కీలక పత్రాలు, భూ రికార్డుల వివరాలతో తదుపరి కథనంలో మరిన్ని విషయాలు.)

# భూ భారతియే మా ప్రభుత్వానికి రెఫరెండమ్

(మొదటి పేజీ తరువాయి)
పరిధిలోని బేతుపల్లి రెవెన్యూ గ్రామంలో భూ రీ సర్వే రైతులతో గురువారం నిర్వహించిన ముఖాముఖి – అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

– భూమిపై రైతన్నకు ఉన్నది ఎమోషనల్ బాండింగ్...

"భూమి అనేది కేవలం మన్ను కాదు.. అది రైతన్నకు గుండెకాయ లాంటి ఎమోషనల్ బాండ్. గత ప్రభుత్వంలో ధరణి పేరుతో తీవ్ర అవకతవకలు జరిగాయి. సాగులో ఉన్న పేద రైతుకు పాస్ పుస్తకాలు రాకపోగా, సెంట్ భూమి లేని భోగస్ వ్యక్తులకు పదుల ఎకరాల రికార్డులు సృష్టించి బ్యాంకులు, రైతుబంధు సొమ్ము దోచుకున్నారు" అని మంత్రి ధ్వజమెత్తారు. నాగార్జునసాగర్ పైలట్ ప్రాజెక్టులో సర్వే చేయగా వేలాది ఎకరాల భోగస్ భూములు బయటపడ్డాయని, అందుకే ఇప్పుడు బేతుపల్లితో పాటు రాష్ట్రవ్యాప్తంగా శాస్త్రీయ రోవర్ టెక్నాలజీతో సర్వే చేపడుతున్నామని వివరించారు.

– అబాదీ ఆస్తులకు పక్కా సర్వే -- టైటిల్స్ పంపిణీ.

ప్రతి జిల్లాలో తొలివిడతగా 70 గ్రామాలను ఎంపిక చేసి, రాబోయే ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూములతో పాటు నివాస ప్రాంతాల (అబాదీ) భూములను




కోఆర్డినేట్స్, మ్యాప్‌లతో సహా సర్వే చేస్తామన్నారు. ప్రతి రైతుకూ డిజిటల్ కోఆర్డినేషన్ మ్యాప్‌తో కూడిన పక్కా హక్కుల టైటిల్ డీడ్ ఇస్తామని పేర్కొన్నారు.

–22ఏ అక్రమాలపై 'సిట్' బాణం.

ప్రతిపక్షాల విమర్శలపై స్పందిస్తూ మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "గతంలో చట్టం తెచ్చి 3 ఏళ్లు రూల్స్ చేయలేని వాళ్లు.. ఈ రోజు మూడో నెలలోనే నిబంధనలు తెచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని చూసి కారుకూతలు కూస్తున్నారు. 22ఏ ప్రొహిబిటెడ్ లిస్ట్ పేరుతో అమాయక ప్రజలను కవచంగా పెట్టుకుని, తెరచాటున వేలాది ఎకరాల అక్రమ ఆస్తులను రెగ్యులరైజ్ చేసుకోవాలని పగటి కలలు కంటున్నారు. ఈ ప్రభుత్వంలో మీ పప్పులు ఉడకవు. ప్రజల సొమ్ము తింటే వంటపట్టదు. ఇందుకోసం ఇప్పటికే 'సిట్' వేశాం.. ముక్కు పిండి వసూలు చేస్తాం" అని హెచ్చరించారు.

రాష్ట్రమంతటా స్వయంగా నేనే వస్తా

కరీంనగర్, నిజామాబాద్ సహా ప్రతి జిల్లాకూ రెవెన్యూ మంత్రిగా స్వయంగా వెళ్లి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, అక్రాస్ ది టేబుల్ సమస్యలను పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత సజ్జన్ కుమార్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)
తరలించారు. ఆయన వయసు 80 ఏళ్లు. చాన్నాళ్లుగా పలు రకాల రుగ్మతలతో ఆయన బాధపడుతున్నారు. ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టు గత ఏడాది ఫిబ్రవరి 12వ తేదీన సజ్జన్ కుమార్‌ను దోషిగా తేల్చింది. ఆ తర్వాత ఆయనకు ఆ కేసులో జీవితకాల శిక్షను విధించింది. సజ్జన్ కుమార్‌కు మరణశిక్ష విధించాలని కోరుతూ సిక్కు అల్లర్ల బాధితులు డిమాండ్ చేశారు.

మూడు సార్లు ఆయన లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఔటర్ ఢిల్లీ నియోజకవర్గం నుంచి ఆయన పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీలో ప్రముఖ నేతగా గుర్తింపు ఉన్నది. 2018లో దోషిగా తేలడంతో ఆయన పార్టీకి రాజీనామా చేశారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య తర్వాత ఢిల్లీలో అల్లర్లు చోటుచేసుకున్నాయి. 1984 అక్టోబర్ 31వ తేదీన ఇందిరా గాంధీ బాడీగార్డులు సత్వంత్ సింగ్, బియాంత్ సింగ్ ఆమె హత్యకు పాల్పడ్డారు. అయితే ఆ హత్య నేపథ్యంలో సిక్కులపై ఢిల్లీలో ఊచకోత జరిగింది. సిక్కుల ఇండ్లు, షాపులపై దాడి చేశారు. సుమారు 3వేల మంది సిక్కులను హతమార్చారు.

జశ్వంత్ సింగ్‌తో పాటు ఆయన కుమారుడి హత్య కేసులో సజ్జన్ కుమార్ నిందితుడిగా ఉన్నారు. ఇందిరా గాంధీ మరణం తర్వాత ఇద్దరు సిక్కులను హతమార్చిన కేసులో మరో వ్యక్తి యశ్‌పాల్ మాలిక్‌కు మరణశిక్ష వేశారు. ఇక ఇదే ఘటనతో లింకున్న కిషోరి లాల్ అనే వ్యక్తికి కూడా 1996లోనే మరణశిక్ష విధించారు. కానీ సిక్కుల మర్డర్ కేసులో సజ్జన్ కుమార్‌కు కేవలం జీవితకాల శిక్ష పడింది. కాంగ్రెస్ పార్టీ సజ్జన్ కుమార్‌ను రక్షించిందని అకాళీదళ్ పార్టీ ఆరోపించింది. సిక్కుల హత్య కేసుల్లో ఆయన పాత్ర ఉన్నా.. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆయనకు అండగా నిలిచిందని అకాలీదళ్ ఆరోపించింది. 2004 వరకు ఆయన కాంగ్రెస్ ఎంపీగా కొనసాగారు. 2009 జనరల్ ఎలక్షన్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఆయనకు టికెట్ ఇవ్వలేదు. ఆయన స్థానంలో ఆయన సోదరుడు రమేశ్ కుమార్‌ను నిలబెట్టారు. 2009లో రమేశ్ కుమార్ ఎన్నికయ్యారు. కానీ 2014 సాధారణ ఎన్నిక్లలో ఓడిపోయారు.

# మెడికో ప్రియాంక హత్య కేసు



● నేరం అంగీకరించిన నిందితులు!

**టీ మీడియా, ఆగస్టు 21, రాజమహేంద్రవరం :** మద్యం మత్తులో రాజమహేంద్రవరంలోని ప్రసాద్ ఆదిత్యమాల్ దగ్గర కారును వేగంగా నడుపుతూ వైద్య విద్యార్థిని ప్రియాంక మృతికి కారణమైన నిందితులను పోలీసులు బుధవారం కస్టడీకి తీసుకున్నారు. ఈ నెల 3వ తేదీ రాత్రి పీజీ వైద్య విద్యార్థుల ద్విచక్ర వాహనాన్ని ఉద్దేశపూర్వకంగా మూడుసార్లు ఢీకొట్టి ప్రియాంక ముఖం పైనుంచి కారు పోనివ్వడంతో ఆమె తీవ్రగాయాల పాలై, చికిత్స పొందుతూ 9న మృతి చెందిన విషయం తెలిసిందే.

నేరాన్ని అంగీకరించారు

సంచలనం సృష్టించిన ఈ కేసుకు సంబంధించి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న నిందితులు సురవరపు దస్వంత్ (24), ఆంద్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్(23)లను బుధవారం ఉదయం 11.55 గంటలకు పోలీసులు తమ కస్టడీకి తీసుకుని జీజీహెచ్‌కు తరలించారు. వారికి వైద్య పరీక్షలు నిర్వహించాక ప్రకాశంనగర్ పోలీసుస్టేషన్‌కు, ఆ తరవాత బొమ్మూరు తరలించారు. ఏఎస్పీ(అడ్మిన్) దేవరాజ్ పాటిల్, సీఐ బాజీలాల్ తదితరులు విచారించారు. మాల్ సిబ్బందితో గొడవ, నిర్లక్ష్యంగా కారు నడపడం, ఉద్దేశపూర్వకంగా మెడికోల ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడం వంటివాటిపై ప్రశ్నించగా వారు నేరాన్ని అంగీకరించినట్లు సమాచారం.

సీన్ రీకన్‌స్ట్రక్షన్?

రాజమహేంద్రవరంలోని ప్రసాద్ ఆదిత్యమాల్‌లోకి బుధవారం సాయంత్రం నిందితులను పోలీసులు తీసుకెళ్లి ఆ రోజు ఏం జరిగిందో తెలుసుకునేందుకు సీన్ రీకన్‌స్ట్రక్ట్ చేశారు. మధ్యాహ్నం 3.34 గంటలకు మాల్ కుడి మార్గం నుంచి అదనపు ఎస్పీతోపాటు మరో పదిమంది అధికారులు, సిబ్బంది నిందితులతో లోపలికి చేరుకున్నారు. బేస్‌మెంట్-2 నుంచి లిఫ్ట్ మార్గంలో మూడో అంతస్తుకు వెళ్లి ఫుడ్ కోర్టులో నిందితులిద్దరూ బిర్యానీ తిన్న కౌంటర్ వద్ద వివరాలు సేకరించారు. ఎవరితోనైనా గొడవ పడ్డారా అని ఆరా తీశారు.

అసలేం జరిగిందంటే

ప్రియాంక ఈ నెల 3న రాత్రి రాజమహేంద్రవరం ప్రసాద్ ఆదిత్యమాల్‌లో సినిమా చూసి, సహచర విద్యార్థి ఉమేష్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. రద్దీ కారణంగా వాహనాలు థియేటర్ గేటు వద్ద ఆగగా అదే సమయంలో నామవరానికి చెందిన సురవరపు దుష్యంత్, లాలాచెరువుకు చెందిన ఆంద్రూ విలియం జోసెఫ్‌లు మద్యం మత్తులో కారు వేగంగా నడుపుతూ వచ్చి వీరి బైక్‌ను ఢీకొట్టారు. తరువాత మరో రెండుసార్లు బలంగా ఢీకొట్టి, పైనుంచి కారు వెళ్లడంతో కిందపడిపోయిన ప్రియాంక తలకు తీవ్ర గాయమైంది. ఆమెను స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించడంతో ఆమె చికిత్స పొందుతూ 9వ తేదీ మృతి చెందారు.

# కారేపల్లి రైల్వే లైన్‌కు మహర్దశ పట్టేనా..?






● రద్దయిన రైళ్లు పట్టాలెక్కేనా..?

**టీ మీడియా,ఆగస్ట్20,సింగరేణి(కారేపల్లి):** డోర్నకల్ జంక్షన్--భద్రాచలం రోడ్ రైల్వే మార్గంలో కరోనా సమయంలో రద్దయిన ప్యాసింజర్ రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌ను కోరారు.ఇటీవల కారేపల్లి ప్రాంత రైల్వే సమస్యలను సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా,గురువారం జరిగిన రైల్వే అధికారుల సమావేశంలో ఎంపీ వాటిని జీఎం దృష్టికి తీసుకెళ్లారు.

ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణకు వినతి

గతంలో డోర్నకల్ జంక్షన్--భద్రాచలం రోడ్ మధ్య నడిచిన 57145, 57146 ప్యాసింజర్ రైళ్లను,మణుగూరు--కాజీపేట మధ్య నడిచిన 57657,57658 ప్యాసింజర్ రైళ్లను తిరిగి ప్రారంభించాలని కోరారు.ఈ రైళ్లు పునరుద్ధరిస్తే విద్యార్థులు,ఉద్యోగులు, వ్యాపారులు,సామాన్య ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.

'భద్రాద్రి ఎక్స్‌ప్రెస్' నడపాలి

దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలాన్ని తిరుపతితో నేరుగా అనుసంధానం చేసేలా భద్రాచలం రోడ్ నుంచి తిరుపతికి 'భద్రాద్రి ఎక్స్‌ప్రెస్' పేరుతో కొత్త రైలు నడపాలని ప్రతిపాదించారు.తిరుగు ప్రయాణంలోనూ తిరుపతి నుంచి భద్రాచలం రోడ్ వరకు రైలు సర్వీసు అందుబాటులో ఉంచాలని కోరారు.

తడికలపూడిలో కాకతీయ,సింగరేణి రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలి

17659, 17660 కాకతీయ రైలుకు, అలాగే 17033,17034 సింగరేణి రైలుకు తడికలపూడి రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రతిపాదనను పరిశీలించాలని కోరారు.

ఐదు స్టేషన్లలో మణుగూరు ఎక్స్‌ప్రెస్ ఆపాలి

12745, 12746 సికింద్రాబాద్--మణుగూరు ఎ క ్ ్ ( ె ఎ స ్ క ్ ు బేతంపూడి,తడికలపూడి,చీమలపాడు,గాంధీపురం,పోచారం రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ కల్పించాలని కోరారు.ఈ ప్రాంత ప్రజలకు రైలు ప్రయాణ సౌకర్యాలను మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని వివరించారు.

1ఖఖ,2ఖఖ,5ఖఖ గేట్ల వద్ద ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలి

రైల్వే గేట్ల కారణంగా వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు కారేపల్లి--మాదారం రహదారిలోని 1ఖఖ గేటు,కారేపల్లి--ఇల్లందు ప్రధాన రహదారిలోని 2ఖఖ గేటు,ఖమ్మం--ఇల్లందు ప్రధాన రహదారిలో గాంధీపురం వద్దనున్న 5ఖఖ గేటు వద్ద ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని రైల్వే అధికారులను కోరారు.

గాంధీనగర్ వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలి

కారేపల్లి గాంధీనగర్ వద్ద రైల్వే లైన్ కారణంగా ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అక్కడ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఎంపీ రఘురాం రెడ్డికి సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు

కారేపల్లి ప్రాంత రైల్వే సమస్యలను తాను ఇటీవల ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి తెలిపారు. సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లిన ఎంపీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ప్రతిపాదనలపై రైల్వే శాఖ సానుకూలంగా స్పందించి త్వరగా చర్యలు చేపట్టాలని కోరారు.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..

**⏭|హుండీకి**

**రూ. 4.94 కోట్లు ఆదాయం**

**టీ మీడియా, ఆగస్టు 21, తిరుమల :**
భక్తగ్రేసరుడు వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమల లో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో స్వామివారి పరిసరాలు కిటకిటలాడుతున్నాయి. నిన్న స్వామివారిని 76,464 మంది భక్తులు దర్శించుకోగా 36,913 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.
స్వామివారి దర్శనం కోసం కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్‌లో నిలబడ్డారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 4.94 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు వివరించారు. సుమారు 4.27 లక్షల లడ్డూలను విక్రయించామని, 2.63 లక్షల మంది భక్తులకు అన్న ప్రసాదం అందించామని వివరించారు.టీటీడీకి హైదరాబాద్‌కు చెందిన



వైద్య దంపతుల విరాళం స్థానిక నగర గైడ్‌లను పరిశీలించడం
హైదరాబాద్ కు చెందిన డాక్టర్ పి.శిల్పా, డాక్టర్ శ్రీధర్ రెడ్డి దంపతులు టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు బుధవారం రూ.15 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాతలు తిరుమలలోని అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కును అందజేశారు.

# విశాఖలో విషాదం..

**⏭|టీచర్ దెబ్బలకు ఆరేళ్ల విద్యార్థి మృతి**

**టీ మీడియా, ఆగస్టు 21, విశాఖ బ్యూరో :**
తెలంగాణలో విద్యార్థి కత్తిపోట్లకు ప్రిన్సిపల్ దుర్మరణం చెందిన ఘటన మరవకముందే ఏపీలో టీచర్ దెబ్బలకు కుప్పకూలి విద్యార్థి మృతి చెందిన విషాద ఘటన చోటు చేసుకుంది.విశాఖ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లిటిల్ గార్డెన్ స్కూల్‌లో యూకేజీ చదువుతున్న ఆరేళ్ల ప్రణయ్ తేజ హోం వర్క్ చేయలేదన్న కోపంతో టీచర్ కొట్టింది. వెంటనే విద్యార్థి అస్వస్థతకు గురై కుప్పకూలడంతో పాఠశాల సిబ్బంది కేజీహెచ్‌కు తరలించగా మార్గమద్యలో మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. పాఠశాలపై చర్యలు తీసుకోవాలని మృతుడి తల్లి డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. బాధ్యులపై చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేశారు.మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# బావిలోకి దూసుకెళ్లిన కారు నలుగురు మృతి

**టీ మీడియా, ఆగస్టు 21 , సిద్దిపేట :**
సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కారు అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈవిషాదకర సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అప్పనపల్లి శివారులో అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. దుబ్బాక మండలంలోని బలవంతాపూర్ గ్రామానికి చెందిన దండుగుల రాజు (30), అతని భార్య భాగ్య (25), కుమారుడు నిహాన్ష్ (4), కుమార్తె శాన్విక (2)తో కలిసి సిద్దిపేట నుంచి తమ స్వగ్రామానికి కారులో వస్తుండగా బుధవారం అర్ధరాత్రి సమయంలో అదుపుతప్పి బావిలో పడిపోయారు.
స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది జేసీబీ సహాయంతో బావిలో నుంచి కారును, నలుగురి మృతదేహాలను వెలికితీశారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం చెందడంతో బలవంతాపూర్, అప్పనపల్లి గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.



# రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు



**టీ మీడియా, ఆగస్టు 21, పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపించిన గొప్ప దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశంలో సమాచార సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టడంతో పాటు, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యంలో వారికి కీలక భాగస్వామ్యం కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా స్థానిక సంస్థలను బలోపేతం చేసి అధికార వికేంద్రీకరణకు ఆయన కృషి చేశారని గుర్తుచేశారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర, ఎల్లారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు జములమ్మ, పర్వీన్, షకీల్, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు రామ్ రెడ్డి, కొంతం దయాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు వెంకటేశ్, సాగర్, సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు, సత్యనారాయణ, భాను ప్రకాష్ రెడ్డి, రాములు యాదవ్, రవీందర్ నాయుడు, లక్ష్మణ్ నాయుడు, రాధాకృష్ణ, యుగంధర్ రెడ్డి, గుమ్మడం సుధాకర్, వినయ్ కుమార్, పెద్ద రాముడు, శివ, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియ



**⏭|జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**టి మీడియా, ఆగస్టు 20, రఘునాథపాలెం :**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, తదుపరి ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.గురువారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్‌లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్ల పరిష్కార ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. నోటీసుల జారీకి సంబంధించిన రికార్డులను, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న ధృవపత్రాలను పరిశీలించి, ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్‌లో ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్ల గుర్తింపు, ఓటరు వివరాల్లో వ్యత్యాసాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం నో మ్యాపింగ్, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని సూచించారు.నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువు సమయంలో హాజరై తమ పౌరసత్వాన్ని నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధృవపత్రాలను నిబంధనల మేరకు పరిగణనలోకి తీసుకుని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారి, వి.వెంకటాయపాలెం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ, బీఎల్ఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 97 జీ వోను రద్దు చేయాలని ఎ బి వి పి ధర్నా




**టీ మీడియా, ఆగస్టు 21 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోనీ సుభాష్ చౌరస్తాలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాలి టెక్నిక్ కళాశాలను యంగ్ ఇండియా స్కిల్స్ యునివర్సిటీ పరిధిలోకి తేవాలన్న జీ వో 97 ను రద్దు చేయాలని ఎ బి వి పి అధ్వర్యంలో ధర్నా చేపట్టారు ఈ సందర్బంగా ఎ బి వి పి నాయకులు అర్జున్ సాతర్ల మట్లాడుతూ పాలి టెక్నిక్ విద్య పేద విద్యార్థులకు వరమని భవిష్యత్తుకు పునాది రాయి అని అన్నారు అలాగే కళాశాలకు ఆధునిక వసతులు కల్పించాలని అందుకు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# తహసీల్దార్ ఇంట్లో ఏసీబీ సోదాలు

**⏭| ఒకేసారి 15 చోట్ల తనిఖీలు**

**టి మీడియా, ఆగస్టు 20,హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్‌లో మరో అవినీతి అధికారిపై ఏసీబీ అధికారులు కొరడా ఝుళిపించారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలపై తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి నివాసాలు, కార్యాలయాలకు సంబంధించిన పలు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు. మొత్తం 15 ప్రాంతాల్లో కొనసాగుతున్న ఈ తనిఖీల్లో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలతో అధికారి శ్రీనివాస్ రెడ్డిపై ఏసీబీ అధికారులు దృష్టి సారించారు.
శంషాబాద్ తహసీల్దార్?గా ప్రస్తుతం ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి గతంలో మహేశ్వరం, బాలాపూర్, శంషాబాద్ తహసీల్దార్?గా పనిచేశారు. ఈ క్రమంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు ఇవాళ ఏకకాలంలో 15 చోట్ల సోదాలు చేపట్టారు. హైదరాబాద్‌తో పాటు శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన పలు ప్రాంతాల్లో అధికారులు తనిఖీలు కొనసాగిస్తున్నారు.

ఆస్తుల వివరాలు, పత్రాలు బయటపడే
అ వ క ా శ ె ం
ఎల్బీనగర్? నియోజకవర్గంలోని హస్తినాపురం



డివిజన్ పరిధి సంతోషిమాత కాలనీలో ఉన్న శ్రీనివాస్ రెడ్డి నివాసంలోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. శ్రీనివాస్ రెడ్డి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలపై కేసు నమోదు చేసిన ఏసీబీ ఆయనకు సంబంధించిన ఇళ్లు, ఇతర ప్రాంతాల్లో ఆస్తుల పత్రాలు, బ్యాంకు లావాదేవీలు, నగదు, విలువైన వస్తువులకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకేసారి 15 ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతుండటంతో శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన ఆస్తుల వివరాలు, సోదాల్లో బయటపడే కీలక ఆధారాలపై ఉత్కంఠ నెలకొంది. సోదాలు పూర్తయిన తర్వాత స్వాధీనం చేసుకున్న నగదు, ఆస్తుల పత్రాలు, ఇతర వివరాలను ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.
ఇప్పటివరకు చిక్కిన వారెందరో అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమంగా సంపాదించిన ప్రభుత్వ ఉద్యోగుల గుండెల్లో ఏడాది కాలంగా అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) గుబులు పుట్టిస్తోంది. ఈ జాబితాలోనే డీఎస్పీ భీంరెడ్డి, టీజీరెడ్‌కో డివిజనల్ ఇంజనీర్ ముత్యం వెంకటరమణ, ఆర్?అండ్?బీ ఈఎన్సీ మోహన్ నాయక్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి రావు, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బాచు రవీందర్, హైదరాబాద్ జలమండలి జనరల్ మేనేజర్ సగ్గం అనంత లక్ష్మి కుమార్ వంటి అధికారులు వందల కోట్ల అవినీతికి పాల్పడి ఏసీబీకి చిక్కారు. వీరి దగ్గర తవ్వే కొద్ది వందల కోట్లు బయటపడ్డాయి. ఈ క్రమంలో ఈ దాడులు జరుగుతూనే ఉన్నాయి.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం



**⏭|బజ్జూరి ; వెంకటరెడ్డి**

**టీ మీడియా, ఆగస్టు 20 ,కూసుమంచి:**
భారతదేశాన్ని ఆధునిక యుగం వైపు నడిపించిన స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను గురువారం మండల కేంద్రం కూసుమంచి లోనిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం, రాజీవ్ చౌక్ సెంటర్, మినీ గాంధీభవన్ వద్ద ఘనంగా జరిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పాల్గొని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూసుమంచి మండల కాంగ్రెఅధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి మాట్లాడురు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హఫీజుద్దీన్, నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మాదాసు ఉపేందర్ రావ్, భారీ వీరభద్రం ,పెండ్ర అంజయ్య ,పాలేరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టి శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి, వినోద, కోక్య తండా సర్పంచ్ హళావత్ వీరయ్య ,నాయకులు లింగయ్య, సుదర్శన్,సురేష్ ,వెంకన్న, మీరా, ప్రజా ప్రతినిధులు , పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో పోస్టర్ పెయింటింగ్ పోటీలు



**టీ.మీడియా,ఆగస్టు20,చింతూరు:** చింతూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, ఆగస్ట్ 23 న జరగబోయే జాతీయ అంతరిక్ష దినోత్సవ సందర్భంగా పోస్టర్ పెయింటింగ్ ను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.మణిమాల తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి ముల్లి శేఖర్ మాట్లాడుతూ భారతదేశం అంతరిక్ష రంగంలో సాధించిన అద్భుత విజయాలు, ఉపగ్రహ సాంకేతికత, చంద్రయాన్ ప్రయోగాలు, భారత శాస్త్రవేత్తల కృషి గురించి, చంద్రయాన్ –3 విజయాన్ని ప్రస్తావిస్తూ, భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు అవగాహన పెంపొందించుటకు పోస్టర్ పెయింటింగ్ పోటీలను నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వై.పద్మ, డాక్టర్ జి.జాన్సీ, ఆర్. మౌనిక, జి. సాయికుమార్, బి. శ్రీనివాసరావు, కె. లక్ష్మీ ప్రసన్న, కె. కీర్తి, ఆర్. కిరణ్మయి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు




**టీ మీడియా, ఆగస్టు 20 ,ఆళ్లపల్లి :** మర్కోడు గ్రామపంచాయతీ ఆవరణలో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మర్కోడు గ్రామ సర్పంచ్ సుతారి రమాదేవి, ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ 83వ జయంతి



**టీ.మీడియా,ఆగస్టు20,చింతూరు:** చింతూరు లో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 83వ జయంతి ని ఘనంగా జరిపారు.చింతూరు సెంటర్లో రాజీవ్ గాంధీ గ్రామానికి మండల జనరల్ సెక్రెటరీ ఎస్.కె అహ్మదాలి ఆధ్వర్యంలో, నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలోరాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచినారు. ఈ సందర్భంగా ఐ యన్ టీ యూ సి ప్రెసిడెంట్ ఎస్.కె అక్బర్ ఆలీ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చేసిన పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టారని, సాంకేతరంగంలో కూడా మన దేశం రాజీవ్ గాంధీ హయాము నుంచే అభివృద్ధి చెందటం ప్రారంభమైనది అన్నారు. రాజీవ్ గాంధీ పాలన లో దళిత గిరిజన సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో చింతూరు మండల కార్యకర్తలు చిడుమూరు పంచాయతీ, కొత్తపల్లి పంచాయతీ గ్రామస్తులు కార్యకర్తలు, మండల స్పెషల్ అధ్యక్షులు సోయం కన్నారావు,బొక్కిలి ప్రసాద్, బొడ్డు రవికుమార్, వినోద్ కుమార్,బొద్దెల కృష్ణ, బొద్దెల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల పరిహారంలో పరిహాసం

## ▶▶|మంజూరు చేయాలని డిమాండ్

**టీ.మీడియా,ఆగస్టు20,చింతూరు:** పోలవరం ప్రాజెక్ట్ ముంపునకు గురవుతున్న చింతూరు బి.సి. కాలనీకి చెందిన జానీ కి అనే బాధితుడి కి తీవ్ర అన్యాయం జరిగింది. మిగతా నిర్వాసితులందరికీ అవార్డు నోటీసులో ఉన్న మొత్తాన్ని రూపాయితో సహా జమ చేసిన అధికారులు, తన ఇంటికి వచ్చేసరికి అవార్డు నోటీసులో పేర్కొన్న మొత్తం కంటే రూ. 4,44,858/– తక్కువగా జమ చేశారుదీనిపై సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్ పోసి బాబు, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ ను వివరణ అడగ్గా, పొరపాటు జరిగిందని ఒప్పుకొని సరిచేస్తామని చెప్పారు. ఆ తర్వాత ఎస్ డి సి ని కలవగా మిగిలిన మొత్తానికి బిల్లు పెడతామని చెప్పి మూడు నెలల పాటు ఆఫీసుల చుట్టూ తిప్పుకున్నారని బాధితుడు వాపోయాడు . ఆ తర్వాత 'వాల్యుయేషన్ మారింది' అంటూ మాట మార్చారన్నారు. అయితే మారిన వాల్యుయేషన్‌కు సంబంధించిన ఏ విధమైన అవార్డు నోటీసును కూడా తనకు చూపించలేకపోయారని జానీ తెలిపారు . అనంతరంప్రాజెక్ట్ ఆఫీసర్ (పి ఓ ) గారిని కలవగా, వారి సమక్షంలోనే సదరు సిబ్బంది తమదే తప్పని ఒప్పుకొని, మిగిలిన మొత్తానికి 'డ్రాఫ్ట్ అవార్డు' సిద్ధం చేసి సంతకాలు కూడా చేశారని . అయినప్పటికీ, ఎస్ డి సి చంద్రశేఖర్ మాత్రం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ, విజయవాడ కమిషనర్ లేని అవార్డు నోటీసు ఉన్నట్లు అబద్ధాలు చెప్పి తమకు దక్కాల్సిన న్యాయాన్ని అడ్డుకున్నారని జానీ ఆరోపించారు . పరిహార మొత్తాన్ని తమకు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



# నీటి సమస్య తీర్చిన భాజపా నాయకుడు

**టీ మీడియా ,ఆగస్టు 20, ఆత్మకూర్:** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో గల డిగ్రీ కళాశాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఇటీవల కళాశాలను సందర్శించారు. సందర్భంగా విద్యార్థులు అధ్యాపక సిబ్బంది నీటి సమస్యను ప్రస్తావించడంతో ఆయన తన సొంత నిధులతో బోరు వేయించేందుకు సిద్ధపడ్డారు కళాశాల ప్రాంగణంలో రెండు బోర్లు వేయించిన నీటి లభ్యత లేకపోవడంతో గురువారం రోజు చివరి ప్రయత్నం గా మూడో బోర్ వేయించారు ఇవి మూడవ బోరు సక్సెస్ ఫుల్ గా నీటిని అందించగలిగింది ఈ బోర్ ద్వారా కళాశాలకు శాశ్వతంగా నీటి సమస్యను పరిష్కరించేందుకు బాధ్యత వహించనా ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి కి డిగ్రీ కళాశాల యాజమాన్యం విద్యార్థులు ఆత్మకూరు మున్సిపల్ భారతీయ



జనతా తరపున కృతజ్ఞతలుతెలియజేశారు .ఈ కార్యక్రమంలో భాజపా మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ జిల్లా నాయకులు ఆనంద్ ఆంజనేయులు ముదిరాజ్ ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్ జిందే జ్యోతి పుల్లరి భరత్ చెట్ల నరేందర్ కొండాపురం రాము శివశంకర వరప్రసాద్ బోరెల్లి రాము చందు పుల్లరి రమేష్ ఆనందు శ్యాము శ్రావణ్ కుమార్ నవీన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి



**ంటీ మీడియా ,అక్టోబర్ 20 ,ఆత్మకూరు :** వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (ఎస్ యు పి) వినియోగాన్ని పూర్తిగా నియంత్రించడం, పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం మరియు వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడంలో భాగంగా చేపలు, చికెన్ దుకాణాల సంఘాల ప్రతినిధులతో మున్సిపల్ కమిషనర్ నరేష్ కుమార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వినియోగం, విక్రయం, పంపిణీని నిషేధించే నిబంధనలను ప్రతి దుకాణదారుడు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా వినియోగదారులు టిఫిన్ బాక్సులు, పునర్వినియోగ బ్యాగులు మరియు పర్యావరణహిత క్యారీ బ్యాగులను వినియోగించేలా దుకాణదారులు ప్రోత్సహించాలని సూచించారు.చేప్లాస్టిక్ నిషేధం పారిశుధ్య నిబంధనల అమలుపై మున్సిపాలిటీ తరఫున నిరంతర తనిఖీలు నిర్వహించబడతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు వ్యాపారులు, సంఘాల ప్రతినిధులు మున్సిపాలిటీకి పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో చేపలు, చికెన్ దుకాణాల సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ హత్యకి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**టీ మీడియా ,ఆగస్టు 20 ,కూసుమంచి:** నల్గొండలో మహిళా ప్రిన్సిపల్ హత్యని నిరసిస్తూ మండల కేంద్రం కూసుమంచిలో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రం కూసుమంచితో పాటు పాలేరు నాయకన్ గూడెం ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు కొవ్వొత్తులు పట్టుకొని స్థానిక పాఠశాల నుండి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సెంటర్ కు చేరుకున్నారు ప్రిన్సిపల్ హత్యను నిరసిస్తూ వుయ్ వాంట్ జస్టిస్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ హర్షద్ అహ్మద్, విజన్ స్కూల్ కరస్పాండెంట్ హజారుద్దీన్ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పే గురువులని విద్యార్థులు హత్య చేయడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ ఇంతియాజ్, ప్రగతి విద్యాలయం కరస్పాండెంట్



కొక్కిరేణి సీతారాములు, వివేకానంద విద్యాలయం కరస్పాండెంట్ చిలకమర్రి జగన్, విద్యా వికాస్ విద్యాలయం కరస్పాండెంట్ సోనీ శేఖర్, చందన స్కూల్ కరస్పాండెంట్ నాగార్జున, ఉపాధ్యాయులు అద్దంకి నాగ చారి, కుమారి, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జీపీవో



**టీ మీడియా ,ఆగస్టు 20 , శంకరంపేట :** ఏసీబీ అధికారులకు మరో ప్రభుత్వ ఉద్యోగి పట్టుబడ్డాడు. కరీంనగర్ జిల్లా శంకరంపేట మండలం పరిధిలోని మోలంగూర్ గ్రామ పాలన అధికారి కాంపేటి శ్రీనివాస్ బాధితుడి నుంచి రూ.20 వేల లంచం తీసుకుంటుండగా కరీంనగర్ ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.స్వయంగా ఫిర్యాదుదారుడు తయారు చేసిన భూమి సర్వే నివేదికకు రిజిస్ట్రేషన్ , పట్టాదారు పాస్ బుక్ జారీ చేయాలని జీపీవోను సంప్రదించాడు. అందుకు ప్రతిఫలంగా 20వేల రూపాయలు డిమాండ్ చేయడంతో ఫిర్యాదుదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు లంచం ఇవ్వగా మాటువేసిన ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. జీపీవోపై కేసు నమోదు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరుపరిచామని అధికారులు వివరించారు.

# టేక్మాల్ లో రోడ్లు అస్తవ్యస్తం

**టీ మీడియా ,ఆగస్టు 20, టేక్మాల్:** టేక్మాల్ మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాల పక్కన ఉన్న రహదారి తీవ్ర అధ్వానంగా తయారైంది. రోడ్డుపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడటంతో పాటు, ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆ గుంతల్లో వర్షపు నీరు భారీగా నిలిచిపోతోంది. దీంతో వాహనదారులు, ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే చిన్నారి విద్యార్థులు రాకపోకలు సాగించడానికి తీవ్ర అవస్థలు పడుతున్నారు.పాఠశాల ముందే వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తుండటంతో, గుంతల కారణంగా పిల్లలకు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారుఈ విషయమై పాఠశాల ఉపాధ్యాయురాలు నాగరాణి మరియు స్థానికులు మాట్లాడుతూ --- "ప్రతినిత్యం విద్యార్థులు, పసిపిల్లలు ఈ రోడ్డు గుండానే



వెళ్లాల్సి వస్తోంది. వర్షపు నీరు నిలవడంతో గుంతల లోతు తెలియక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, తాత్కాలికంగా గుంతలను పూడ్చి, రోడ్డును పునర్నిర్మించి విద్యార్థుల భద్రతను కాపాడాలి" అని డిమాండ్ చేశారు.

# శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో రూపారెడ్డి హత్యకు సంతాపం

**టీ మీడియా ,ఆగస్టు 20, మధిర:**
నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి గారు దారుణ హత్యకు గురైన ఘటన పట్ల శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ ఢ సెక్రెటరీ బి.అంజన్ బాబు మాట్లాడుతూ, "గురువు అంటే కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాదు... విద్యార్థుల జీవితానికి దారి చూపించే మార్గదర్శి. అలాంటి గురువునే అత్యంత దారుణంగా పొడిచి హత్య చేయడం ఎంతో బాధాకరం" అని ఆవేదన వ్యక్తం చేశారు.పిల్లలకు చదువుతో పాటు సత్ప్రవర్తన, ప్రేమాభిమానాలు, విలువలు, నిగ్రహ శక్తి కలిగి ఉండటం, తప్పు--ఒప్పుల మధ్య తేడా వంటి అంశాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు.గురువును




గౌరవించలేని సమాజాన్ని ఊహించలేమని గురువుకు రక్షణ కల్పించడం అంటే మన సమాజ భవిష్యత్తును కాపాడుకోవడం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చందు, ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కనకయ్యను అభినందించిన ఎస్సై శ్రీధర్

**టీ మీడియా, ఆగస్టు 20, రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని శ్రీనివాస్ నగర్‌కు చెందిన 80 ఏళ్ల సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి పురం శెట్టి కనకయ్య తనకు గురువారం దొరికిన మొబైల్ ఫోన్‌ను నిజాయితీగా పోలీస్ స్టేషన్‌లో అప్పగించి ఆదర్శంగా నిలిచారు. వయసు పెద్దదైనా నైతిక విలువలను చాటుకున్న కనకయ్యను ,అతని మంచి మనసును, సామాజిక బాధ్యతను ఎస్సై జె.శ్రీధర్ అభినందించారు. ఆయన నిజాయితీ నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.



# ఏసీబీకి చిక్కిన ఎస్సై

**టీ మీడియా ,ఆగస్టు 20 , హైదరాబాద్ :**
స్టేషన్ బెయిల్ మంజూరి కోసం రూ. 30 వేలు తీసుకున్న ఎస్సైని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కామారెడ్డి జిల్లా రాజంపేట ఎస్సై దువ్వాల ఆంజనేయులు గురువారం తన ఇంటిలో బాధితుడు నుంచి లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డారు. తన కుమారుడికి స్టేషన్ బెయిల్( మంజూరు చేసి చార్జిషీట్‌లో తక్కువ శిక్షపడే సెక్షన్లు విధించాలని కోరుతూ బాధితుడు ఎస్సైను సంప్రదించాడు.దీంతో ఎస్సై లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వారి వ్యూహం ప్రకారం ఎస్సై లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఎస్సైపై కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచామని ఏసీబీ అధికారులు వివరించారు.



# సీబీఐ విచారణకు మీరు సిద్ధమా

● **వైఎస్ జగన్ సవాల్**

**టీ మీడియా, ఆగస్టు 21, అమరావతి బ్యూరో :**
వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుకు సవాల్ విసిరారు. 2018లో జరిగిన గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు చంద్రబాబు చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. వైసీపీ హయాంలో జరిగిన గ్రూప్ -1 పరీక్షలు, 2025లో కూటమి పాలనలో నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో అక్రమాలపై సీబీఐ విచారణకు తాము సిద్ధమని, మీరు సిద్ధమా అంటూ చాలెంజ్ చేశారు. విచారణకు సిద్ధమైతే సీబీఐకి లేఖ రాయాలని డిమాండ్ చేశారు.
తాడేపల్లి నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడారు.



ఏపీపీఎస్సీ గ్రూప్-1లో ఎలాంటి అవకతవకలు జరుగలేదని చంద్రబాబు వేసిన సిట్ చెప్పిందని, అయినా బాబు ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తుందని ఆరోపించారు. ఏపీపీఎస్సీలో విప్లవాత్మక మార్పులు చేసిన ఘనత తమదేనని అన్నారు.తమ హయాంలో నిర్వహించిన ఉద్యోగ నియమకాలపై ఎలాంటి ఫిర్యాదులు, అనుమానాలు రాలేదని స్పష్టం చేశారు. స్పోర్ట్స్ కోటాలో డీఎస్సీ పరీక్ష లేకుండానే పలువురు ఇష్టులకు ఉద్యోగాలిచ్చారని, గోల్డ్ మెడలిస్ట్ దుర్గయ్యకు పోస్టింగ్ ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. తాము తప్పు చేయలేదు కాబట్టే. తల ఎత్తుకుని ప్రశ్నిస్తున్నామని పేర్కొన్నారు. డీఎస్సీ అక్రమాలపై ప్రధాని, హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాశామని జగన్ వెల్లడించారు.

# ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యునిగా అబ్దుల్ కరీం

**టీ మీడియా ,ఆగస్టు 20, సుల్తానాబాద్ :**
ఏఐటీయూసీ నాలుగవ జిల్లా మహాసభలు ఆగస్టు 20 న సుల్తానాబాద్ కేంద్రంలో అట్టహాసంగా మహా ప్రదర్శన అనంతరం మహాసభ జరిగింది. ఈ మహాసభలో భవిష్యత్ కార్యాచరణ కోసం చేర్చించి కార్మిక వర్గానికి అండగా ఉండి పోరాటాలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణ శంకర్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం లు మాట్లాడుతూ కార్మిక వర్గం ఐక్యంగా ఉండి ప్రభుత్వాలపై పోరాడాలని కార్మికులకు అండగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం జరిగిన నాలుగో మహాసభల్లో అబ్దుల్ కరీం ను జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన సందర్భంగా ఏఐటీయూసీ నగర ప్రధాన



కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. దేశంలో కార్మిక చట్టాలు కార్మిక హక్కులు ఉద్యోగ భద్రత ఉపాధి హామీ కై పోరాటం లు తప్పవున్నారు.

# సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం

● **వివరణ తర్వాత తదుపరి చర్యలు**

● **మహేశ్‌కుమార్‌గౌడ్**

**టి మీడియా, ఆగస్టు 20,హైదరాబాద్ బ్యూరో:**
దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత పటేల్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని, వాటిని తీవ్రంగా పరిగణిస్తున్నామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్? నేత చిన్నారెడ్డి, సుస్మిత వ్యాఖ్యలపై ఆయన నిజామాబాద్?లో స్పందించారు. కాంగ్రెస్? పార్టీనుద్దేశించి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్? పార్టీలో జరగుతున్న పరిణామాలపై కఠినంగా వ్యవహరించాలని టీపీసీసీ భావిస్తున్నట్లు సమాచారం.ఎవరికి వారు ప్రకటించుకోవడం సరైంది కాదు : తన కుమార్తె మాటలపై వివరణ ఇవ్వాలని మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్? కుమార్ గౌడ్?




వెల్లడించారు. మంత్రి సురేఖ వివరణ ఇచ్చాక ఏం చేయాలనే దానిపై ఆలోచిస్తామన్న ఆయన, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరికి వారు తామే పోటీ చేస్తామని ప్రకటించడం సరైన పద్ధతి కాదన్నారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్? రెడ్డి వ్యాఖ్యలపై ఆయనతో మాట్లాడటం జరిగిందని, అందరినీ సమన్వయం చేస్తామని పేర్కొన్నారు. 22(ఘ) నిషేధిత భూముల జాబితా అంశంపై బీఆర్ఎస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తోందని మహేశ్ కుమార్ మండిపడ్డారు.

# మణిపూర్‌లో మళ్లీ నిరసనలు..

● **మూడు రోజుల పాటు విద్యాసంస్థలు బంద్**

**టీ మీడియా, ఆగస్టు 21, ఢిల్లీ బ్యూరో :**
బీజేపీ పాలిత మణిపూర్‌లో మళ్లీ నిరసనలు ఉధృతమయ్యాయి. దీంతో శాంతిభద్రతల పరిస్థితి కారణంగా స్కూల్స్, కాలేజీలు, విద్యా సంస్థలను మూడు రోజులపాటు మూసివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మణిపూర్‌లో జనాభా గణనకు ముందే జాతీయ పౌర పట్టిక (ఎన్నార్సీ)ని నవీకరించాలని ప్రజలు కోరుతున్నారు. అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులు (ఐడీపీలు) తమ స్వస్థలాలకు తిరిగి వచ్చేవరకు జనాభా గణన నిర్వహించవద్దని డిమాండ్ చేస్తున్నారు. న్యాయమైన, నిష్పక్షపాత పునర్విభజన ప్రచార సంస్థ (జేఎఫ్‌డీ) వేదికగా దీనిపై పోరాటం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 48 గంటల సార్వత్రిక సమ్మెకు జేఎఫ్‌డీ పిలుపునిచ్చింది., సమ్మెలో భాగంగా మణిపూర్ లోయ జిల్లాలలోని పలు ప్రాంతాల్లో నిరసన ర్యాలీలు జరిగాయి. ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్, బిష్ణుపూర్, తౌబల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో రోడ్లను దిగ్బంధించారు. ఇంఫాల్ తూర్పు జిల్లాలోని ఖురాయ్ లామ్‌లాంగ్‌లో సీఎం ఖేమ్‌చంద్ సింగ్, హోం మంత్రి గోవిందాస్ కొంతౌజమ్‌ల దిష్టిబొమ్మలను నిరసనకారులు దహనం చేశారు.మరోవైపు సార్వత్రిక సమ్మెలో భాగంగా నిరసనలు కొనసాగడంతో గురువారం నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలను బహిష్కరిస్తున్నట్లు జేఎఫ్‌డీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత శాంతిభద్రతల పరిస్థితి కారణంగా ఆగస్ట్ 20 నుంచి 22 వరకు రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలను మూడు రోజుల పాటు మూసివేస్తున్నట్లు మణిపూర్ ప్రభుత్వం ప్రకటించింది. తౌబల్ జిల్లాలో ఏర్పాటు చేసిన జనగణన శిక్షణా కార్యక్రమాన్ని కూడా రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# స్క్రబ్బర్ స్కాం

● **ఒక్కొక్కటిగా బయటకొస్తున్న సంచలన విషయాలు**

**టీ మీడియా, ఆగస్టు 21, విజయవాడ :**
విజయవాడలోని 'మాషా అల్లా ఎంటర్‌ప్రైజెస్' స్క్రబ్బర్ ప్యాకింగ్ మోసానికి సంబంధించి, ప్రత్యేక దర్యాప్తు బృందం మరి కొంత మంది అనుమానితులను కేసులో చేర్చింది. నకిలీ 'వర్క్-ఫ్రమ్-హోమ్' పెట్టుబడి పథకాల ద్వారా వందలాది మందిని మోసం చేసి, సుమారు రూ.10 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు వసూలు చేసిన ప్రధాన నిందితుడు అంకుశం రాజా, అతని భార్య సుమలను పోలీసులు ఇదివరకే అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించిన కొత్త విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.
వ్యక్తిగత ఖాతాలకు డబ్బు మళ్లింపు డిపాజిటర్ల నుంచి సేకరించిన నిధులను కంపెనీ ఖాతాకు కాకుండా వివిధ వ్యక్తిగత ఖాతాలకు మళ్లించారు. పలువురు పంపిణీదారుల నుంచి కంపెనీకి రావాల్సిన డబ్బును కూడా దారి మళ్లించారు. తెలంగాణకు చెందిన ఒక పంపిణీదారు, ప్రధాన నిందితులలో ఒకరైన రమేశ్? రెడ్డి తో కుమ్మక్కైనట్లు తేలింది. రమేశ్? రెడ్డి సూచనల మేరకు, ఈ పంపిణీదారు తన ప్రాంతంలోని వినియోగదారుల చెల్లింపులను ఒక యువతికి చెందిన యూపీఐ ఖాతాకు బదిలీ చేయించేవారు. కేవలం ఈ పంపిణీదారు ద్వారానే ఆమె ఖాతాకు సుమారు రూ.20 లక్షలు బదిలీ అయ్యాయి. వినియోగదారులు కంపెనీ ఉద్యోగుల ఖాతాల్లో కూడా డబ్బు జమ చేసేవారు, ఆ తర్వాత నిందితులు ఆ నిధులను తమ సొంత ఖాతాలకు మళ్లించేవారు. ఈ నిధుల బదిలీకి సంబంధించిన వివరాలను వెలికితీసే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.




కంపెనీ, ప్రధాన నిందితుడు (అంకుశం), ఉద్యోగులకు సంబంధించిన మొత్తం 20 ఖాతాలను అధికారులు గుర్తించారు. ప్రస్తుతం వాటికి సంబంధించిన లావాదేవీల వివరాలను (స్టేట్‌మెంట్‌లను) పరిశీలిస్తున్నారు. ఈ అక్రమ నిధుల బదిలీ ద్వారా లబ్ధి పొందిన ఇద్దరు వ్యక్తులను ఈ కేసులో నిందితులుగా చేర్చనున్నారు. అయితే, వారు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. పోలీసులు వారి నివాసాలకు వెళ్లినప్పటికీ, వారు తమ మొబైల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసుకుని అక్కడి నుంచి పారిపోయారు.
నాలుగు జిల్లాల్లో కేంద్రీకృతం రెండు తెలుగు రాష్ట్రాల్లోని 1,939 మంది వ్యక్తుల నుంచి మొత్తం రూ.25 కోట్ల డిపాజిట్లు సేకరించారు. డిపాజిటర్లలో ఎక్కువ మంది నాలుగు నిర్దిష్ట జిల్లాలకు చెందినవారు. నెల్లూరు నుంచి 235 మంది, కడప నుంచి 212 మంది, కర్నూలు నుంచి 196 మంది, గుంటూరు నుంచి 108 మంది ఉన్నారు. వీరిలో చాలా మంది ఇతరుల పేర్లతో కూడా డిపాజిట్లు చేశారు. అంకుశం రాజా ఒక్కో డిపాజిట్‌కు ప్యాకేజింగ్ కోసం ఒకసారి మాత్రమే సరకును (స్టాక్) అందించేవారు. దీనివల్ల, ఎక్కువ ఆదాయం పొందాలనే ఉద్దేశంతో వ్యక్తులు తమ బంధువులు, స్నేహితులు, తెలిసిన వారి పేర్లతో డిపాజిట్లు చేశారు.
డ్రై ఫ్రూట్స్ పేరుతోనూ భారీ తోకరా జూలైలో, డ్రై ఫ్రూట్స్, సుగంధ ద్రవ్యాల ప్యాకేజింగ్ పేరుతో భారీ మొత్తంలో డబ్బు సేకరించారు. ఈ పథకం కోసం 351 మంది నుంచి డిపాజిట్లు సేకరించగా, కేవలం 25 మందికి మాత్రమే ప్యాకేజింగ్ యంత్రాలు అందించారు. ప్యాకేజింగ్ యంత్రాలు అందకపోవడం, వాగ్దానం చేసిన నెలవారీ వేతనాలు చెల్లించకపోవడంతో వీరు భారీగా నష్టపోయారు.
21న అంకుశం కస్టడీ పిటిషన్‌పై విచారణ ఈ కేసులో ప్రధాన నిందితుడైన అంకుశం రాజా కస్టడీ పిటిషన్‌కు సంబంధించిన విచారణ వాయిదా పడింది. పది రోజుల కస్టడీ కోరుతూ సత్యనారాయణపురం పోలీసులు దాఖలు చేసిన పిటిషన్ బుధవారం నాడు రెండవ ఏడీజే కోర్టులో విచారణకు వచ్చింది. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి వీలుగా, న్యాయమూర్తి ఈ కేసు విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేశారు.

# రోడ్డు ప్రమాదం

● **ఆరుగురు పోలీసులకు గాయాలు**

**టి మీడియా, ఆగస్టు 20,హైదరాబాద్ బ్యూరో :**
విశాఖపట్నంలో పోలీసు ఎస్కార్ట్ బస్సుకు పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. గురువారం ఉదయం జూ పార్క్ సమీపంలో మరో వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో ఎస్కార్ట్ బస్సు ఒక లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు పోలీసు సిబ్బంది గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స కోసం వెంటనే ఆసుపత్రికి తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం 30 మంది ఎస్కార్ట్ సిబ్బందితో వెళ్తున్న బస్సు జూ పార్క్ ప్రాంతంలో ఒక కారును తప్పించడానికి బస్సు డ్రైవర్? వాహనాన్ని పక్కకు తిప్పారు. ఆ క్రమంలో బస్సు రోడ్డు డివైడర్‌ను దాటి, ఎదురుగా వస్తున్న వాహనాల లేన్‌లోకి దూసుకెళ్లింది. మధురవాడ నుంచి విశాఖపట్నం వైపు వస్తున్న లారీ ఒకటి బస్సు ముందు భాగాన్ని ఢీకొట్టింది. గుడిలోవలో విధుల్లో ఉన్న తమ సహచరుల స్థానంలో బాధ్యతలు చేపట్టేందుకు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఐదుగురు కానిస్టేబుళ్లకు తీవ్ర గాయాలు కాగా, మరో ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిలో ఆరుగురు ప్రస్తుతం అరిలోవలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసు వాహనం తీవ్రంగా దెబ్బతినడంతో అరిలోవ పోలీసులు క్రేన్ సహాయంతో దానిని తొలగించి ట్రాఫిక్ రాకపోకలను పునరుద్ధరించారు. అరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు.
పోలీస్ వాహనం ప్రమాదంపై హోంమంత్రి ఆరా : విశాఖ జూపార్క్ వద్ద పోలీస్ ఎస్కార్ట్ వాహనం ప్రమాదంపై హోంమంత్రి వంగలపూడి అనిత ఆరా తీశారు. విశాఖ పోలీస్ కమిషనర్?తో ఆమె ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు.